సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నవీన్‌కుమార్

## నేడు బీఆర్ఎస్ పాలకుర్తి నియోజకవర్గ సమావేశం

పాలకుర్తి, జనవరి 27: బీఆర్ఎస్ పాలకుర్తి నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం ఈనెల 28న(నేడు) మండల కేంద్రంలోని బృందావన్ గార్డెన్‌లో నిర్వహిస్తున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్ తెలిపారు. శనివారం మండలకేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశానికి మాజీ మంత్రులు తన్నీరు హరీశ్‌రావు, ఎర్రబెల్లి దయాకర్‌రావు, సత్యవతిరాథోడ్, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరవుతున్నట్లు చెప్పారు. ప్రజాప్రతినిధులు, నాయకులు గ్రామ కమిటీల అనుబంధ సంఘాల నాయకులు హాజరుకావాలని నవీన్ కోరారు. జడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాస్‌రావు, సర్పంచ్ వీరమనేని యాకాంతారావు, సొసైటీ చైర్మన్ బొబ్బల అశోక్‌రెడ్డి, బీఆర్ఎస్ పట్టణ కమిటీ అధ్యక్షుడు కడుదల కరుణాకర్‌రెడ్డి, ఎంపీటీసీ ఎడవెల్లి పురుషోత్తం, నాయకులు పాల్గొన్నారు.

## నేడు మాజీ ఎమ్మెల్యే రొండ్ల లక్ష్మారెడ్డి విగ్రహావిష్కరణ

లింగాలఘనపురం, జనవరి 27 : దివంగత జనగామ మాజీ ఎమ్మెల్యే రొండ్ల లక్ష్మారెడ్డి స్మారక విగ్రహాన్ని ఆదివారం మండల కేంద్రంలో ఆవిష్కరించనున్నారు. రొండ్ల లక్ష్మారెడ్డికి లింగాలఘన పురంతో ఆత్మీయ అనుబంధం ఉండేది. ఆయన సోదరి బుర్రెడ్డి జనమ్మ నివాసం ఇక్కడే ఉండే ది. దివంగత మాజీ సీఎం ఎన్టీఆర్ హయాంలో లింగాలఘనపురం మండల కేంద్రంగా ఏర్పడింది. ఇందుకు లక్ష్మారెడ్డి తనవంతు కృషి చేశారు. ఈ నేపథ్యంలో కుటుంబ సభ్యుల సహకారంతో నాటి నీటిపారుదలశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ(రిటైర్డ్) బద్ధం అరవింద్‌రెడ్డి చేతుల మీదుగా లక్ష్మారెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజ యవం తం చేయాలని రెడ్డి సంఘం నాయకులు కోరారు.

## రేపు స్టేషన్‌ఘన్‌పూర్ మండల సభ

స్టేషన్ ఘన్‌పూర్, జనవరి 27 : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఈ నెల 29న ఉదయం 10 గంటలకు మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఇన్‌చార్జి ఎంపీడీవో శ్రీధర్‌స్వామి తెలిపారు. దీనికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరవుతారని శనివారం తెలిపారు. మండలంలోని ప్రజాప్రతినిధులతోపాటు అన్ని శాఖల అధికారులు పూర్తి సమాచారంతో హాజరుకావాలని ఆయన కోరారు.

**బచ్చన్నపేట మండలంలో..**

బచ్చన్నపేట : మండల కేంద్రంలోని ఎంపీడీవో సమావేశ మందిరంలో ఈ నెల 29న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో రఘురామకృష్ణ తెలిపారు. ఎంపీపీ బావండ్ల నాగజ్యోతీకృష్ణంరాజు అధ్యక్షతన సోమవారం ఉదయం 11గంటలకు ప్రారంభమయ్యే సభకు మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, కోఆప్షన్ సభ్యులు, అధికారులు హాజరు కావాలని ఆయన కోరారు.

మాడ్రిడ్‌లో ప్రదర్శన ఇస్తున్న మాణిక్యపురం ఒగ్గు కళాకారులు

## స్పెయిన్‌లో ఒగ్గు కళాకారుల ప్రదర్శన

లింగాలఘనపురం, జనవరి 27 : స్పెయిన్ దేశంలోని మాడ్రిడ్‌లో జరుగుతున్న ఎఫ్ఐటీయూఆర్-24 ఇంటర్నేషనల్ టూరిజం ఫెస్టివల్‌కు తెలంగాణ రాష్ట్రం తరుపున మండలంలోని మాణిక్యపురానికి చెందిన ఒగ్గుడోలు కళాకారులు వెళ్లారు. ఈ నెల 24 నుంచి 28వ తేదీ వరకు కొనసాగుతున్న ప్రదర్శనల్లో ఒగ్గు రవి నేతృత్వంలో ప్రదర్శించిన కళారూపాలు ఆకట్టుకున్నాయి. రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, స్పెయిన్ ఇండియన్ ఎంబసీ అంబాసిడర్ దినేశ్‌కుమార్ పట్నాయక్ పాల్గొన్నారు.


## నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**WANTED**

★Wanted Pharmacist, Typist, Personal Assistant, MEP Manager, PRO (MBA Marketing), with Hospital Experience Qualified. Cont: 7337313271, 9949499959.
NTW-00

★ హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. 9640468899 / 9640258899.
NT-319424

**కావలెను**

★Srinivasa Pinnacle Hospital లో పని చేయుటకు Duty Doctors, Nursing Staff, B-Pharmacy మరియు Degree చేసిన వారు కావలెను. Resume తీసుకొని సోమవారం 29th Jan, 12pmకి రాగలరు.
NTW-00

**REAL ESTATE**

**PLOTS FOR SALE**



★అతి తక్కువ ధరలో ప్లాట్లు.. 121 చ.గజాల ప్లాటు రూ. 2,40,000/- యాదగిరి గుట్ట దగ్గర @ ఆలేరు (EMI కలదు) స్పాట్ రిజి॥-100% వాస్తు, ఫెన్సింగ్, గేటు, సెక్యూరిటీ కలదు. సెల్: 9030769178
NTW-323116

**HOUSE FOR SALE**

★ WGL, కొత్తవాడ, లక్ష్మీగార్డెన్స్ ఫంక్షన్ హాల్ దగ్గర గ్రౌండ్‌ఫ్లోర్ :1 - సింగిల్ బెడ్ రూం & 1- డబుల్ బెడ్‌రూం, 1st ఫ్లోర్ 2-పోర్షన్స్, డబుల్‌బెడ్ రూమ్, పెంట్‌హౌస్ 1 - డబుల్ బెడ్‌రూం, పార్కింగ్ సౌకర్యం, గ్రౌండ్‌ఫ్లోర్ 1 కార్ & 3 బైక్స్, సెల్ : 9704643450/9652979107
KMM-10571

★ WGL, కొత్తవాడ, లక్ష్మీగార్డెన్ ఫంక్షన్ హాల్ దగ్గర గ్రౌండ్‌ఫ్లోర్ విత్ పార్కింగ్, 3- కార్స్ పార్కింగ్ & 10 బైక్స్ పార్కింగ్, గ్రౌండ్ ఫ్లోర్ 2 డబుల్ బెడ్ రూమ్స్, 1st ఫ్లోర్ - 3 డబుల్ బెడ్‌రూమ్స్, IInd ఫ్లోర్ -3 డబుల్ బెడ్‌రూమ్స్ సెల్ : 9704643450/9652979107
KMM-10570

**సెప్టిక్ ట్యాంక్ క్లీనర్**

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-323107

**CHANGE OF NAME**

★I, MOHAMMED YASMEEN (New Name), previously YASMIN (Old Name), W/o. MOHAMMED SALAUDDIN AYUB KHAN, R/o. H.No. 1-418/2, Indira Nagar, Narsampet, Warangal Dist.- 506132, T.S., for all purpose.
NTW-00

**CHANGE OF NAME**

★I, MOHAMMED SALAUDDIN AYUB KHAN (New Name), previously SALAUDDIN AYUB KHAN (Old Name), S/o. MOHAMMED ABDUL RAHEEM KHAN, R/o. H.No. 1-418/2, Indira Nagar, Narsampet, Warangal Dist.- 506132, T.S., for all purpose.
NTW-00

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
9182777213
WARANAGAL
9182777556
9182777557
9182777558
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565


# ముగిసిన చెకుముకి పోటీలు

## ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతుల ప్రదానం

జనగామ చౌరస్తా, జనవరి 27 : జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో శనివారం జనగామలో నిర్వహించిన మండలస్థాయి చెకుముకి పోటీలు ముగిశాయని ఆ సంస్థ జిల్లా అధ్యక్షుడు కేవీఎల్ మర్రెడ్డి తెలిపారు. ముఖ్యఅతిథిగా హాజరైన అర్బన్ ఎస్సై ఎం శ్వేత మాట్లాడుతూ సమాజ పురోభివృద్ధికి ఆటంకంగా మారిన మూఢ విశ్వాసాలను ప్రతిఒక్కరూ పారద్రోలాలని పిలుపునిచ్చారు. పోలీసుశాఖ ఆధ్వర్యంలోనూ ప్రజలను చైతన్యవంతం చేస్తున్నట్లు పేర్కొన్నారు. జన విజ్ఞాన వేదిక ప్రచార కరపత్రాలను కూడా ఆవిష్కరించారు. ఇంగ్లిష్ మీడియంలో విజేతలుగా జనగామ జడ్పీహెచ్ఎస్ (జీ) విద్యార్థులు కే ధనశ్రీ, కే సాత్విక, ఎండీ యాసిన్, ఓబుల్ కేశవాపూర్ జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు పీ క్రాంతి, మోక్ష, పీ రీంశా, తెలుగు మీడియం నుంచి పెంబర్తి జడ్పీహెచ్ఎస్ విద్యార్థిని సోఫియా తరుణం, ప్రైవేట్ ఇంగ్లిష్ మీడియం నుంచి సె యింట్ మేరీస్ హైస్కూల్ (హైదరాబాద్ రోడ్డు) విద్యార్థులు ఎల్ స్వస్తిక, బీ స్నేహిత, బీ జాయ్ నివీన్ బహుమతులు పొందారు. కార్యక్రమంలో మండల నోడల్ అధికారి వీ రాజేందర్, జన విజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్‌రావు, ఇవాన్ డగ్లస్ స్కూల్ కరస్పాండెంట్ కే ఏ జాయ్, ఆర్ బాలరాజు, ఉమాదేవి, నిర్మల, విద్య, శ్రీలేఖ, నరేశ్, దామోదర్‌రెడ్డి, కిషన్, మాధవి, ప్రభుదాస్ పాల్గొన్నారు.

జనగామలో కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఎస్సై ఎం శ్వేత

**బచ్చన్నపేటలో..**

బచ్చన్నపేట : జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి టాలెంట్ టెస్టును శనివారం మండల కేంద్రంలో నిర్వహించారు. ఎస్సై సతీశ్‌మా ట్లాడుతూ మూఢ నమ్మకాలపై అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. నోడల్ అధికారి మూర్తి, జేవీవీ జిల్లా ఉపాధ్యక్షులు చంద్రశేఖర్‌రావు, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ అనుపమ, జానకీ, జీవరత్నం, అశోక్, ఝూన్సీ, యాదగిరి, పూర్ణ, సుధాకర్ పాల్గొన్నారు.

**తరిగొప్పులలో..**

తరిగొప్పుల : ప్రశ్న ప్రగతికి మూలమని మండల నోడల్ ఆఫీసర్ రాంచందర్ తెలిపారు. శనివారం జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయి టాలెంట్ టెస్ట్ పోటీలు నిర్వహించారు. రాంచందర్ మాట్లాడుతూ మండల స్థాయిలో ప్రతిభ చూపిన విద్యార్థులు ఫిబ్రవరి 3న జిల్లా స్థాయి పోటీలకు హాజరుకావాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బానోత్ రవీందర్, మచ్చ చిరంజీవి, కట్ల యాదగిరి, మహ్మద్ యూసుఫ్‌పాషా, కొండ రజిని, జీడికంటి నర్సయ్య, ఆవుల అమర్‌నాథ్, ప్రజ్ఞాపురం ప్రవీణ్‌కుమార్, శోభారాణి, తాటికొండ మహాలక్ష్మి, అల్లిబిల్లి భార్గవి, జంగ బాబు పాల్గొన్నారు.

**దేవరుప్పలలో..**

దేవరుప్పుల : మండల స్థాయి చెకుముకి పోటీలు శనివారం కామారెడ్డిగూడెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగాయి. ఇంగ్లిష్ మీడియం నుంచి దేవరుప్పుల ఉన్నత పాఠశాల విద్యార్థులు సాయిచరణ్, పూజిత, చందనశ్రీ విజేతలుగా నిలిచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ప్రైవేట్ పాఠశాలల నుంచి సాయిప్రశాంతి విద్యానికేతన్ విద్యార్థులు శ్రీశాంక్, సిద్ధార్థ, శివచరణ్ విజేతలుగా నిలిచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. కాగా తెలుగు మీడియంలో ధర్మాపురం ఉన్నత పాఠశాల నుంచి మానస్ తేజ జట్టు జిల్లా స్థాయికి ఎంపికైంది.

**చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో ప్రతిభ**

స్టేషన్ ఘన్‌పూర్ : మండలంలోని శివునిపల్లి బాయ్స్ హైస్కూల్‌లో శనివారం నిర్వహించిన మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో స్టేషన్ ఘన్‌పూర్ బాలికల హైస్కూల్‌కు చెందిన విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచి జిల్లా స్థాయికి ఎంపికైనట్లు విజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనాథ్ తెలిపారు. టాలెంట్ టెస్ట్‌లో 17 పాఠశాలల నుంచి విద్యార్థులు పాల్గొన్నట్లు ఆయన తెలిపారు. చెకుముకి పోటీల కన్వీనర్ ధారణ సత్యప్రకాశ్, ఉపాధ్యాయులు రత్నాకర్, శ్రీనివాస్, వాణి, సుధ, శర్మ, యాదగిరి, శ్రవణ్, రమేశ్ పాల్గొన్నారు.

**జఫర్‌గఢ్‌లో..**

జఫర్‌గఢ్ : విద్యార్థుల్లో శాస్త్రీయ విజ్ఞానం పెంపొందేందుకు చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు జన విజ్ఞాన వేదిక జిల్లా పరిశీలకులు మంగు జయప్రకాశ్ అన్నారు. జఫర్‌గఢ్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జన విజ్ఞాన వేదిక మండల కన్వీనర్ కోరుకొప్పుల రాజు ఆధ్వర్యంలో టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. విజేతలకు కూనూరుకు చెందిన స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకుడు పల్లె రాజిరెడ్డి షీల్డ్, మెడల్స్, పుస్తకాలను బహుకరించారు. ఉపాధ్యాయులు తిరుపతిరెడ్డి, శ్రీనివాస్, బాల ప్రతాప్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, సలావుద్దీన్, మనోహర్, శ్రీనివాస్, సరోజ, పద్మ పాల్గొన్నారు.

**పాలకుర్తిలో..**

పాలకుర్తి : టాలెంట్ టెస్టులు విద్యార్థుల్లో విజ్ఞానాన్ని పెంపొందిస్తాయని మండల ఎంఈవో పోతుగంటి నర్సయ్య తెలిపారు. శనివారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మండలస్థాయి టాలెంట్ టెస్ట్‌ను ఆయన ప్రారంభించారు. ఫిబ్రవరి 3వ తేదీన జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ జరుగుతుందన్నారు. కార్యక్రమంలో టాలెంట్ టెస్ట్ మండల కన్వీనర్ చిక్కుడు శ్రీను పాల్గొన్నారు.

**రఘునాథపల్లిలో..**

రఘునాథపల్లి : విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని ఎస్సై రఘుపతి అన్నారు. మండల కేంద్రంలో శనివారం విద్యార్థులకు సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. జనవిజ్ఞాన వేదిక మండల కన్వీనర్ జ్యోతి శ్రీహరి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎస్సై మాట్లాడుతూ ప్రతి విద్యార్థి సైన్స్‌పై అవగాహన పెంచుకోవాలన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎంలు ఉపేంద్రం, ఆనంద్‌కుమార్, ఉపాధ్యాయులు పుల్లారెడ్డి, జంపయ్య, సత్యనారాయణ, మధుసూదన్‌రెడ్డి, వేణుగోపాల్‌రావు, నర్సింగరావు, సమ్మయ్య, ప్రసూనరాణి పాల్గొన్నారు.

రఘునాథపల్లి : మాట్లాడుతున్న ఎస్సై రఘుపతి

తరిగొప్పుల : విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న ఉపాధ్యాయులు

అనిల్‌కుమార్‌ను సన్మానిస్తున్న కార్యాలయ ఉద్యోగులు

## '15 ఫైనాన్స్ నిధుల పనులు ముగించాలి'

దేవరుప్పుల, జనవరి 27: ఈ ఆర్థిక సంవత్సరంలో మండలానికి కేటాయించిన 15వ ఫైనాన్స్ నిధులతో చేపట్టిన పనులు త్వరితగతిన పూర్తి చేయాలని జడ్పీ సీఈవో అనిల్‌కుమార్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో శనివారం అధికారులతో సమీక్ష నిర్వహించారు. నేటికీ మండల, జడ్పీ సెక్టార్లలో 18 పనులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. వీటిని ఎంపీటీసీలు, జడ్పీటీసీ పూర్తి చేయించాలని కోరారు. అనంతరం గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ అధికారి అవార్డును అందుకున్న అనిల్‌కుమార్‌ను అధికారులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉద్యోగులు ఎంపీవో సురేశ్‌కుమార్, శ్రీనివాస్, మల్లేశ్, యాదగిరి, సోమయ్య పాల్గొన్నారు.

## 'విద్యుత్ పొదుపుపై దృష్టి సారించాలి'

దేవరుప్పుల, జనవరి 27: విద్యుత్ పొదుపు, ప్రమాదాల నివారణపై ఎన్‌పీడీసీఎల్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. మండలంలోని కామారెడ్డిగూడెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన సదస్సుకు హెచ్ఎం లక్ష్మణ్‌జీ అధ్యక్షత వహించారు. ఎన్‌పీడీసీఎల్ డీఈ రవిశంకర్, లైన్‌మెన్ భూక్యా బాలు మాట్లాడుతూ వినియోగదారులు అవసరం లేని సమయంలో విద్యుత్‌ను ఆదాచేయాలని సూచించారు. మరోవైపు ఇండ్లలో వ్యవసాయ బావుల వద్ద కరెంట్ తీగలతో చెలగాటం వద్దన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రజనీదేవి, నిహారిక, చంద్రకళ, కృష్ణ, హరి పాల్గొన్నారు.

## 'ఐలమ్మనగర్‌లో వసతులు కల్పించాలి'

జనగామ చౌరస్తా, జనవరి 27 : జనగామ పట్టణంలోని వీరనారి ఐలమ్మనగర్‌లోని నివాసాలకు ఇంటి నంబర్లు ఇప్పించడంతోపాటు కాలనీలో సీసీరోడ్లు, ఇతర మౌలిక వసతులు కల్పించాలని సీపీఎం పట్టణ కమిటీ ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు శనివారం ఆ పార్టీ కార్యాలయంలో మూడో విడుత ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల సమావేశం జరిగింది. సీపీఎం పట్టణ కార్యదర్శి జోగు ప్రకాశ్ మాట్లాడుతూ ఐలమ్మనగర్‌లో ప్రతి ఇంటికీ మిషన్ భగీరథ ద్వారా మంచినీటి కుళాయిలను ఏర్పాటు చేయాలని, 'గృహలక్ష్మి'లో రూ.5లక్షలు మంజూరు చేయాలని కోరారు. బొట్ల శ్రీనివాస్, కల్యాణం లింగం, బూడిద గోపి, అబ్రహం, జయ, భవా ని, కరుణ, శశిరేఖ, బాలమణి, కమల, సౌందర్య, నాగమణి పాల్గొన్నారు .

పాఠశాలకు వస్తువుల వితరణ చేస్తున్న దాతలు

## ప్రభుత్వ పాఠశాలలో వసతులకు విరాళాలు

పాలకుర్తి, జనవరి 27: మండలంలోని తొర్రూరు(జె) మండల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం పలువురు దాతలు ఫర్నిచర్‌తో పాటు విరాళాలు అందించారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సర్పంచ్ నాయిని మల్లారెడ్డి రూ.5వేలు, ఎంపీటీసీ మడిపల్ల కౌసల్యాసోమయ్య దంపతులు రూ.7,500 పాఠశాలకు ఫర్నిచర్ కోసం విరాళాలు అందజేశారు. హైదరాబాద్‌కు చెందిన వజ్జూరి నర్సింహులు -పంకజ దంపతులు రూ.12వేల విలువైన 20 చిన్న ప్లాస్టిక్ కుర్చీలు, 6 ఇనుప బెంచీలు బహూకరించారు. గ్రామానికి చెందిన బలిదె రమేశ్, మారోజు సోమేశ్వరాచారి కలిసి రూ.12వేలు అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం సంపత్, ఎస్ఎంసీ చైర్మన్‌లు రాములు, భాగ్య, ఉపాధ్యాయులు కమలాకర్‌రెడ్డి, ఉమ, కృష్ణవేణి, రమేశ్, భగవాన్‌రెడ్డి, సంధ్యారాణి, తులసి, సునీల్ పాల్గొన్నారు.

## ముగిసిన జిల్లాస్థాయి మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్

### విజేతలకు బహుమతులు అందించిన డీఈవో రాము

బహుమతులు పొందిన విద్యార్థులతో డీఈవో కే రాము

జనగామ చౌరస్తా, జనవరి 27 : తెలంగాణ మ్యాథమ్యాటిక్స్ ఫోరం ఆధ్వర్యంలో జనగామలోని ధర్మకంచ జడ్పీ హైస్కూల్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి గణిత ప్రతిభా పరీక్ష (మ్యాథ్స్ ట్యాలెంట్ టెస్ట్) విజయవంతంగా ముగిసింది. దీనికి సంబంధించిన వివరాలను ఫోరం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం లింగం, ఎం శ్రీనివాస్ శనివారం తెలిపారు. ముఖ్యఅతిథిగా హాజరైన డీఈవో కే రాము మాట్లాడుతూ గణితం చదువుకున్న వారికే కాకుండా ప్రతిఒక్కరి జీవితంలో అంతర్భాగమై ఉంటుందన్నారు. లెక్కలపై విద్యార్థులు ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో ఏసీజీఈ రవికుమార్, ఏఎంవో బీ శ్రీనివాస్, బీ నర్సింహారావు, టీ రాజు, పీ రమేశ్, పాఠశాల హెచ్ఎం జీ శ్రీనివాసరావు, టీఎంఎఫ్ రాష్ట్ర బా ధ్యులు నరేంద్రస్వామి, ఎన్ వాసుదేవరెడ్డి, నీలం వేణు, జిల్లా బాధ్యులు దయాకర్‌రెడ్డి, రవీందర్ ముషీర్ ఖాన్, రాధాకృష్ణ పాల్గొన్నారు.

## వైభవంగా వెంకన్న వార కల్యాణం

చిల్పూరు, జనవరి 27 : మండల కేంద్రంలోని శ్రీ బుగులు వేంకటేశ్వర స్వామి వార కల్యాణం శనివారం ఆలయంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా అర్చకులు ఉత్సవమూర్తులను అలంకరించి వేదమంత్రాలతో పూజలు చేశారు. అనంతరం స్వామివారి కల్యాణాన్ని కన్నులపండువగా నిర్వహించారు. హనుమకొండకు చెందిన పొడిశెట్టి విద్యాసాగర్-ప్రమీల దంపతులు భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో లక్ష్మీప్రసన్న, ఆలయ మాజీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, దేవస్థానం మాజీ డైరెక్టర్ సంగోజు లక్ష్మీ-మోహన్ దంపతులు, ప్రధాన అర్చకులు బ్రాహ్మణపల్లి రవీందర్‌శర్మ, సౌమిత్రి రంగాచార్యులు, కృష్ణమాచార్యులు పాల్గొన్నారు.

## 'భూ ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలి'

జఫర్‌గఢ్, జనవరి 27 : ప్రభుత్వ భూములను ఆక్రమిస్తున్న వారిపై రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జువారి రమేశ్ డిమాండ్ చేశారు. మండలంలోని కోనాయిచలం శివారులో 26 ఎకరాల 22 గుంటల ప్రభుత్వ భూమిని పార్టీ నాయకులతో కలిసి శనివారం ఆయన సందర్శించారు. ప్రభుత్వ భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారులు కబ్జా చేసి విక్రయిస్తున్నా చర్యలు తీసుకోవడంలేదన్నారు. తమ పార్టీ నేతృత్వంలో పేదలకు గుడిసెలు వేయిస్తామని రమేశ్ అన్నారు. అజ్మీరా శ్రీను, రాములు, యాకూబ్, దస్రు, బాలాజీ, శ్రీకాంత్, రూప్లానాయక్, ప్రభాకర్ పాల్గొన్నారు.

## క్రీడా దుస్తుల పంపిణీ

జఫర్‌గఢ్, జనవరి 27 : మండలంలోని కూనూరు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శనివారం దాతలు క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. రూ.40 వేల విలువైన క్రీడా దుస్తులను దాత డాక్టర్ లలితా మోహన్, ఆయన కుటుంబ సభ్యులతో కలిసి అందించారు. విద్యార్థులు క్రమ శిక్షణతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. ఏఎంవో శ్రీనివాస్, మండల నోడల్ అధికారి ఎండీ ఫర్వేజ్, హెచ్ఎం సురేందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు సోమయ్య, సురేశ్‌రెడ్డి, శ్రీనివాస్, రామానుజం పాల్గొన్నారు.

'పది'లో నూరు శాతం

## ఉత్తీర్ణత సాధించాలి

జఫర్‌గఢ్, జనవరి 27 : మండలంలోని అన్ని పాఠశాల్లోని పదో తరగతి చదివే విద్యార్థులంతా 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని ఏఎంవో శ్రీనివాస్ అన్నారు. మండలంలోని కూనూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలను శనివారం ఆయన సందర్శించారు. మెజార్టీ విద్యార్థులు 10 జీపీఏ సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి ఎండీ ఫర్వేజ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రైతులకు కోడి పిల్లలు పంపిణీ

తరిగొప్పుల, జనవరి 27: మానోసు యూనిదాస్ వారి సహకారంతో లోడి స్వచ్ఛంద సేవా సంస్థ మండలంలోని వెంకట్‌తండా, బొడ్రాయి తండా, మాన్‌సింగ్ తండా, బొంతగట్టునాగారం గ్రామాల్లో శనివారం రైతులకు కోడిపిల్లలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లోడి సంస్థ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ బాలశౌరి మాట్లాడారు. కోడిపిల్లల సంరక్షణకు కంచె ఏర్పాటు చేసి తౌడు, మక్క జొన్న, పచ్చజొన్న గింజలు ఆహారంగా ఇస్తే ఒక్కో కోడి 150నుంచి 170వరకు కోడి గుడ్లు పెడుతాయన్నారు. దీంతో రైతులకు ఆర్థికంగా మేలు జరుగుతుందన్నారు. ఫీల్డ్‌కోఆర్డినేటర్ సత్యనారాయణ, కనకం రవీందర్, భూక్యా బిచ్చ, తిరుమల పాల్గొన్నారు.

## 108 వైద్య సేవలను వినియోగించుకోవాలి

కొడకండ్ల, జనవరి 27 : మండలంలోని 108 అంబులెన్స్‌ను ప్రోగ్రామ్ మేనేజర్ నసీరుద్దిన్, ఈఎంఈ శ్రీనివాస్ శనివారం తనిఖీ చేశారు. వాహనంలోని అన్ని రకాల వైద్య పరికరాలను పరిశీలించారు. ప్రైవేట్ వాహనాల్లో రోగులు దవాఖానకు వెళ్లాలంటే వ్యయప్రయాసకు గురవుతారని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత వైద్య సేవలను వినియోగించుకోవాలని కోరారు.

విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేస్తున్న కడియం కావ్య

## విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులు పంపిణీ

జఫర్‌గఢ్, జనవరి 27 : కడియం ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలంలోని తీగారం యూపీఎస్‌లో 100 మంది విద్యార్థులకు శనివారం నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా సామాజిక సేవలో తమ వంతు పాత్ర పోషిస్తున్నామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గోనె జయపాల్‌రెడ్డి, ఎంపీటీసీ సంధ్యారాణీ రాజేశ్. విద్యా కమిటీ చైర్మన్ ఎల్మకంటి నాగరాజు, హెచ్ఎం శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆత్మీయ సమేళనంలో పాల్గొన్న ఉపాధ్యాయులు

## ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనం

లింగాలఘనపురం, జనవరి 27 : మండలంలోని మహిళా టీచర్లు స్థానిక హైస్కూల్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. దాదాపు 30 మంది టీచర్లు గత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఉపాధ్యాయులు వెంకటలక్ష్మి, జయలత, మంజుల, జ్యోతి, మార్థ, అనురాధ, ఫాతిమా, రాజశ్రీ, హేమలత తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి సాయం

తరిగొప్పుల, జనవరి 27: పోతారం గ్రామానికి చెందిన సొసైటీ డైరెక్టర్ ఎండబట్ల అమరేందర్ ఇటీవల మృతి చెందారు. మృతుడి కుటుంబ సభ్యులను శనివారం సొసైటీ బాధ్యులు పరామర్శించి రూ.11వేల ఆర్థిక సాయం అందించారు. ప్యాక్స్ డైరెక్టర్లు పాండ్యాల రమేశ్, నాగపురి కిషన్‌గౌడ్, సుంకరి రాజయ్య, మాల్యాల సుధీర్ పాల్గొన్నారు.

## ఉత్తమ సేవలకు ప్రశంసా పత్రాలు

స్టేషన్ ఘన్‌పూర్/లింగాలఘనపురం, జనవరి 27 : వివిధ ప్రభుత్వ శాఖల్లో సేవలందిస్తున్న అధికారులు, ఉద్యోగులకు కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య ప్రశంసాపత్రాలు అందించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆర్డీవో వాసం రామ్మూర్తి, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, సీహెచ్‌సీ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సంధ్య, వెటర్నరి అసిస్టెంట్ దాసరి మంజుల, విద్యుత్‌శాఖ డీఈ హుస్సేన్‌నాయక్, శివునిపల్లి యూపీఎస్ స్కూల్ ఎస్జీటీ రాజేందర్, అగ్రికల్చర్ ఏఈ వో నర్సింహులు, ఏ సీపీ ఆఫీస్ రై టర్ బాబు, కానిస్టేబుల్ సీహెచ్ అశోక్, నజీమొద్దీన్, 108 ఈఎంఆర్ఐ టెక్నీషియన్ హరికృష్ణ, 102 డ్రైవర్ పీ కృష్ణ, ఆర్డీవో ఆఫీస్ రికార్డ్ అసిస్టెంట్ వీ వెంకటేశ్వర్లు ప్రశంసాపత్రాలు అందుకున్నారు. లింగాలఘనపురం మండలంలోని వెటర్నరి అసిస్టెంట్ సర్జన్ అనిత, కళాకారులు గట్టగల్ల సంజీవ(లింగాలఘనపురం), జనగామ శంకర్(కొత్తపెల్లి), డప్పు రాజు(లింగాలఘనపురం)కు పురస్కారాలు అందజేశారు.

కలెక్టర్ నుంచి ప్రశంసా పత్రం స్వీకరిస్తున్న ఆర్డీవో రామ్మూర్తి, డాక్టర్లు సంధ్య, అనిత

# ఆలింపూర్‌లో రూ.కోటితో అభివృద్ధి పనులు

బచ్చన్నపేట, జనవరి 27 : రెండు దఫాలు సర్పంచ్‌గా ఆలింపూర్‌లో సుమారు కోటి రూపాయలతో అభివృద్ధి పనులు చేశామని సర్పంచ్ నరెడ్ల బాల్‌రెడ్డి తెలిపారు. సర్పంచ్‌గా పదవీ కాలం ముగుస్తున్న నేపథ్యంలో పంచాయతీ పాలకవర్గాన్ని శనివారం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. బాల్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో సీసీ రోడ్లు, అండర్‌డ్రైనేజీ నిర్మాణం చేశామన్నారు. పల్లెప్రకృతి వనం, నర్సరీ, శ్మశానవాటిక, క్రీడాప్రాంగణం, డంపింగ్‌యార్డు పూర్తి చేసినట్లు వివరించారు. గ్రామం నుంచి చెరువు వరకు సొంత ఖర్చులతో విద్యుత్ సౌకర్యం కల్పించి లైటింగ్ ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ పర్వతం కవిత, ఎంపీటీసీ మసూద్, కార్యదర్శి రేవతిగౌడ్, కారోబార్ మురళి, వార్డు సభ్యులు భిక్షపతి, బాలరాజు, మంజుల, నందిని, అంగన్‌వాడీ టీచర్లు విజయ, వినోద, రమ, ఆశ వర్కర్లు, ప్రమీల, స్వప్న, వీవోఏలు లలిత, ఏఎన్ఎంలు మమత, సంపూర్ణ, పీఏసీఎస్ డైరెక్టర్ దాసారం శ్రీనివాస్, మాజీ సర్పంచ్ అప్జల్‌బీ, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు నర్సింహులు, సిబ్బంది అనిల్, పర్శయ్య, లక్ష్మి, ఉపేంద్ర పాల్గొన్నారు. మల్టీపర్పస్ వర్కర్‌గా పని చేసి అనారోగ్యంతో బాధపడుతున్న లచ్చవ్వ తన రాజీనామా పత్రాన్ని సర్పంచ్‌కు అందించారు.

ఆలింపూర్ జీపీ పాలకవర్గాన్ని సన్మానిస్తున్న సిబ్బంది

**హైమాస్ట్ లైట్లు ప్రారంభం**

బచ్చన్నపేట మండలంలోని ఆలింపూర్‌లో జడ్పీ చైర్‌పర్సన్ గిరబోయిన భాగ్యలక్ష్మి నిధుల నుంచి రూ.1.25లక్షలతో ముదిరాజ్ వాడలో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను శనివారం సర్పంచ్ నరెడ్ల బాల్‌రెడ్డి, ఎంపీటీసీలు ఎండీ మసూద్ ప్రారంభించారు. మరోవైపు పడమటికేశ్వాపూర్, లింగంపల్లి, పోచన్నపేట, కేశిరెడ్డిపల్లిలో రూ.1.25లక్షల చొప్పున మొత్తం రూ.6లక్షలతో హైమాస్ట్ లైట్లు కేటాయించినట్లు జడ్పీ చైర్‌పర్సన్ భాగ్యలక్ష్మి వెల్లడించారు.

**30న ప్రజాప్రతినిధులకు సన్మానం**

స్టేషన్ ఘన్‌పూర్, జనవరి 27 : ఈ నెల 30న గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు, సిబ్బందిని సత్కరించనున్నట్లు తాటికొండ సర్పంచ్ చల్లా ఉమాసుధీర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డి తెలిపారు.

శనివారం మండలంలోని తాటికొండలో నిర్వహించిన గ్రామ సభకు వైస్ ఎంపీపీ సుధీర్‌రెడ్డి హాజరయ్యారు. వారు మాట్లాడుతూ ఈ నెలతో తమ పదవీ కాలం ముగుస్తుండడంతో ఐదేళ్లుగా గ్రామాభివృద్ధికి చేసిన కృషికి వార్డు సభ్యులు, సిబ్బంది, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు సహకారం అందించారని తెలిపారు. గ్రామ పంచాయతీకి రావాల్సిన రూ.40 లక్షలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మారపాక రాములు, కో ఆప్షన్ సభ్యులు బేతి మంజుల, పంచాయతీ కార్యదర్శి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.